క్లుప్తంగా

నేడు సినీ సంగీత విభావరి


మాట్లాడుతున్న పురుషోత్తమరావు

ఖమ్మంగాంధీచౌక్: మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో మంగళవారం సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు స్వర మాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు తెలిపారు. ఖమ్మంలోని యూనిట్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 5గంటలకు మొదలయ్యే సినీ సంగీత విభావరిలో కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శేఖర్‌బాబుతో పాటు ఏ.పున్నయ్య, ఎస్.ప్రకాష్ కేతినేని హరీష్, చంద్ర, జెల్లా లక్ష్మీనారాయణ, వెంపటి హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నివాళి


నివాళులర్పిస్తున్న సమితి సభ్యురాళ్లు

ఖమ్మం మామిళ్లగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ సతీమణి మాత రమాబాయి, గాయని బెల్లి లలిత వర్ధంతి సందర్భంగా సోమవారం వీరనారీ మణుల ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్‌నజీమా, గౌరవసలహాదారులు యాకలక్ష్మి, నాగమణి మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో బెల్లి లలిత పోషించిన పాత్ర ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల జ్యోతి, ఉపాధ్యక్షురాలు చందు, కార్యదర్శి జ్యోతి, సహాయ కార్యదర్శి లలితాబాయి, త్రివేణి, భవాని, శృతి, ఉష, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

పల్టీ కొట్టిన కారు

కూసుమంచి: ఖమ్మం–సూర్యాపేట జాతీయ రహదారిపై పాలేరు ఏటి వంతెన సమీపంలో ఓ కారు సోమవారం ఉదయం పల్టీ కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నుంచి హైద్రాబాద్ వెళ్తున్న కారు ఏటి వంతెన సమీపంలో పల్టీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న దంపతులతో పాటు వారి ఐదేళ్ల కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీంతో వారికి పెను ప్రమాదం తప్పింది. హైవే సిబ్బంది వారికి ప్రథమ చికిత్స అందించారు.

బావిలో పడిన గేదెలు

నేలకొండపల్లి: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో గేదెలు పడిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెరువుమాధారం–బైరవునిపల్లి గ్రామాల మధ్య ఉన్న వ్యవసాయ బావిలో రెండు గేదెలు మేతకు వెళ్లి పడ్డాయి. ఉదయం పడిన గేదెలను ఎవరూ గమనించలేదు. సాయంత్రం గుర్తించిన రైతులు ట్రాక్టర్‌కు తాడు కట్టి సురక్షితంగా గేదెలను బయటకు తీశారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మం వన్‌టౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా నాయకులు సోమవారం నగరంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు యర్రా శ్రీకాంత్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, సీపీఐ మేకల శ్రీనివాసరావు, మిక్కిలినేని నరేందర్, రాపర్తి శరత్, నూకల నరేష్‌రెడ్డి, సాదు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళి ఉన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	44	బచ్చలికూర	4
వంకాయ	30		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	80		20
కాకర	60	చుక్కకూర	3
బీర	70		20
దొండ	30	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	110	గోంగూర	4
గోరుచిక్కుడు	56		20
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	24		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	50	పుదీన	1
క్యాప్సికం	60		20

–ఖమ్మం వ్యవసాయం



పట్టభద్రులు ఓటెత్తారు..



ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక

- బారులుదీరిన ఓటర్లు
- ఏర్పాట్లు పర్యవేక్షించిన అధికారులు


జలగం నగర్‌లో ఎమ్మెల్సీ ఓటు వేయడానికి బారులుదీరిన పట్టభద్రులు

ఖమ్మంమయూరిసెంటర్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పాత మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రంలో, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు కేయూ పీజీ కళాశాలలో, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు ఓటు వేశారు.

ఖమ్మంరూరల్: రూరల్ మండలంలోని జలగంనగర్, నాయుడుపేట పోలింగ్ కేంద్రాల్లో 7,177 ఓటర్లకు 4, 971మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 69.26శాతం ఓటింగ్ నమోదైంది.

రఘునాథపాలెం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ రఘునాథపాలెం మండలంలో 67.55 శాతంగా నమోదైంది. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయగా, మొత్తం పట్టభద్రుల ఓటర్లు 2,259 మందికిగాను 1,526 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని ఆర్డీఓ గణేష్, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీఓ అశోక్ పరిశీలించారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు రఘునాథపాలెంలో పర్యటించి పోలింగ్ సరళిపై నాయకులతో ఆరా తీశారు.

కామేపల్లి: కామేపల్లి హైస్కూల్‌లో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలో 69.24 శాతం నమోదైనట్లు తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ రవీందర్, ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యాన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కామేపల్లిలో పోలింగ్ సరళిని బీఆర్‌ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు.

తిరుమలాయపాలెం: మండలంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఉదయం సమయంలో తక్కువ మంది హాజరు కాగా మధ్యాహ్నం వందలాది మంది ఓటర్లు ఒక్కసారిగా బారులు తీరారు. జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా రెండో బూత్‌లో సాయంత్రం నాలుగు గంటల తర్వాత కూడా లైన్లో ఉన్న వారిని అనుమతించారు. మొత్తం 2,468 మంది ఓటర్లు ఉండగా 1,585 మంది వినియోగించుకోగా 64.22 శాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. ఎస్సై గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి పోలింగ్‌ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పరిశీలించి బీఆర్‌ఎస్ మండల నాయకులతో ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియను మండల తహసీల్దార్ పి.వి రామకృష్ణ, ఎంపీడీఓ శేషాద్రి ఆర్.ఐ వీరయ్య, లక్ష్మణ్ పర్యవేక్షించారు.

కూసుమంచి: మండలంలో 3,036 మంది ఓటర్లు ఉండగా 2,141 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండలంలో 70.52 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖమ్మం ఆర్డీఓ గణేష్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తహసీల్దారు సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి పోలింగ్‌ను పర్యవేక్షించారు.

నేలకొండపల్లి: మండలంలో 3,080 ఓటర్లకు గాను 2,160 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 70.26 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం అర్బన్ ఎన్నెస్పీ కాలనీ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.


ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్


ఖమ్మంరూరల్: జలగంనగర్ పోలింగ్ కేంద్రంలో..


రఘునాథపాలెం: పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్సీ, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు


తిరుమలాయపాలెంలో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ తిరుపతిరెడ్డి


పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, నాయకులు


ఓటేయడానికి తండ్రి సాయంతో వస్తున్న దివ్యాంగురాలు



ఓటేసి వెళ్తున్న దివ్యాంగులు



ఓటేసిన మాజీ ఎమ్మెల్యేలు రాములునాయక్, కందాల ఉపేందర్‌రెడ్డి


ఓటేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి


ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ నాగేశ్వరరావు



ఖమ్మంమయూరిసెంటర్: ఓటు హక్కు వినియోగించుకుంటున్న పోతినేని సుదర్శన్, భాగం హేమంతరావు


ఖమ్మం సహకారనగర్: పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు


భర్త సాయంతో ఓటువేసి వస్తున్న అంధురాలు


పోలింగ్ సామగ్రిని రిసెప్షన్ పాయింట్‌కు తరలిస్తున్న సిబ్బంది


బ్యాలెట్ బాక్సులను బస్‌లో ఎక్కిస్తూ..


పోలింగ్ బూత్‌ల నుంచి సామగ్రిని తరలిస్తూ..


ఓటరు స్లిప్పులు చూపెడుతున్న పట్టభద్రులు


కామేపల్లి: పోలింగ్ కేంద్రంలో బారులుదీరిన ఓటర్లు


తిరుమలాయపాలెంలో..


కూసుమంచిలో..


పోలింగ్ కేంద్రం వద్ద తుమ్మల యుగంధర్


పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ గణేష్

విత్తన నాణ్యత పరీక్షలు తప్పనిసరి

- ఏడీఏ శ్రీనివాసరావు


మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు

ఖమ్మంవ్యవసాయం: పంటకు విత్తనం ఎంతో ముఖ్యమైందని, ఆ విత్తనం విషయంలో విక్రయదారులు నిబంధనలు పాటించాలని ఖమ్మం వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడీఏ) ఏ శ్రీనివాసరావు అన్నారు. విత్తన విక్రయాలు, అనుసరించాల్సిన నిబంధనలపై సోమవారం ఖమ్మం నగరం(అర్బన్ మండలం)పరిధిలోని అధీకృత విత్తన డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాపారులు ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీలకు చెందిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, ఆ విత్తనాలకు సంబంధిత మండల వ్యవసాయాధికారితో నాణ్యతా పరీక్షలు చేయించాలన్నారు. పరీక్షలు చేయించడంతో విత్తనాల జన్యుపరమైన లక్షణాలు తెలుస్తాయని, విత్తన నాణత్య కూడా ధృవీకరించబడుతుందన్నారు. విత్తన విక్రయాల్లో రైతులకు తప్పని సరిగా బిల్లులు అందించాలని, బిల్లుల్లో రైతులు పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు, విత్తన పంపిణీదారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై చర్యలు


చెరువు ఆక్రమణతో వేసిన కట్టను తొలగిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారం చెరువు ఆక్రమణపై ఇరిగేషన్ అధికారులు కన్నెర చేశారు. ఆక్రమణదారుల నుంచి చెరువు విస్తీర ణాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. రెండు రోజుల క్రితం చెరువుమాధారం చెరువును యంత్రాలతో ఆక్రమణ చేస్తుండటంతో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గం సభ్యులు ఫిర్యాదు చేయటంతో ఇరిగేషన్, మత్స్య శాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇరిగేషన్ డీఈఈ మన్మథరావు, ఏఈ నరేష్ లు సిబ్బందితో చెరువును సందర్శించారు. చెరువును ఆక్రమించి కట్ట పోయటంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దగ్గర ఉండి ఆక్రమించుకున్న స్థలం ను స్వాధీనం చేసుకున్నారు. డీఈఈ మన్మథరావు మాట్లాడారు... చెరువు ను ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

లింక్ మార్గం చూపించరూ..

- ఆరో డివిజన్‌ను చీల్చుకుంటూ వెళ్తున్న ఖానాపురం అలుగువాగు
- వంతెనలు నిర్మిస్తే తగ్గనున్న దూరం
- కల్వర్టులు నిర్మించాలని వేడుకుంటున్న ప్రశాంతినగర్ వాసులు


ఖానాపురం అలుగు వాగులో పేరుకుపోయిన కంపచెట్లు

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఆరో డివిజన్ ప్రశాంతినగర్‌ను రెండుగా చీల్చుకుంటూ పారే ఖానాపురం అలుగు వాగుపై ఆరు రహదార్లకు లింక్ మార్గం వచ్చే విధంగా ఆరు చోట్ల స్లాబ్ కల్వర్టులు నిర్మాణం చేసి మార్గం చూపించాలని నివాసులు కోరుతున్నారు. డివిజన్‌ను రెండుగా చీల్చుకుంటూ పారే వాగుతో ఇరువైపులా రోడ్డు వరకు వాగు వచ్చి ఆగిపోవడంతో ఇంటి పక్కనే రోడ్డు ఉన్నా చుట్టూ తిరిగిరావడం భారంగా మారింది. డివిజన్‌లో వేలాది మంది పేద మధ్య తరగతి ప్రజలు ఇళ్ల నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నారు. ఖమ్మం –ఇల్లెందు ప్రధాన రోడ్డుకు రావాలంటే వాగుకు ఇరువైపుల ఉన్న నివాసులు ఖానాపురం ప్రధాన రహదారికి లేదా, సాగర్ కాల్వ కట్ట రహదారి చేరుకుని అక్కడ నుండి రాకపోకలు సాగించాల్సి ఉంది. దీంతో దూరం, వ్యయప్రయాసాలు తప్పడం లేదు. అత్యవసర సందర్భాల్లో మరింత ఇబ్బంది తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా పూడిక తీయకపోవడంతో వాగు నిండా కంపచెట్లు పేరుకపోయి మురుగు నీరు, చెత్తాచెదారం నిలిచి దుర్గంధం వెదజల్లుతోందని ఆరోపిస్తున్నారు.

పక్కన పడేసిన పైపులు..

కల్వర్టులు వేసేందుకు అసెంబ్లీ ఎన్నికల ముందు పెద్ద పైపులు తీసుకొచ్చి వాగు వడ్డున పడేశారు. తర్వాత పనులు చేయకుండా దాని గురించి పట్టించుకునే వారే లేరని ఆరోపిస్తున్నారు. దూరంగా రాకపోకలు సాగించాల్సి వస్తుందని దీని నిర్మాణానికి గతంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు తమ బాధలను ఆలకించి వాగుపై గతంలో ఆరు చోట్ల శ్లాబ్ కల్వర్టులు నిర్మాణం చేయాలని కోరుతున్నారు.


ఒడ్డున ఉంచిన పెద్ద పైపులు

కల్వర్టు నిర్మించాలి..



తమ నివాసాల మధ్య నుండి పారుతున్న ఖానాపురం అలుగు వాగుపై రహదార్లు ఉన్న ప్రాంతాల్లో శ్లాబ్ కల్వర్టును నిర్మాణం చేసి మార్గం సులువైన మార్గం కల్పించాలి. గతంలో పాలకులను కలిసి వినతి పత్రాలు ఇచ్చాం. రేపు మాపు అంటూ కాలం గడిపారు. ఇప్పటికైనా మా బాధలు ఆలకించి నిర్మాణం చేయాలి.

– ఎం. వెంకటేశ్వర్లు, ప్రశాంతినగర్

వాగు శుభ్రంచేయాలి



ఖానాపురం అలువు వాగును వానలు పడక ముందే శుభ్రం చేసి వాగుకు ఇరువైపుల ఉన్న రహదార్లుకు లింక్ మార్గం వచ్చేలా వంతెనల నిర్మాణం చేపట్టాలి. వంతెనలు నిర్మాణం చేస్తే అనేక మందికి రాకపోకలు సాగించడానికి సులువైన మార్గం వస్తుంది. దీని ద్వారా వాగు శుభ్రం అయి దుర్వాసన కూడా లేకుండా ఉంటుంది.

– పి.అన్వేష్ ప్రశాంతినగర్

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..



వాగుపై రహదార్లుకు లింక్ సౌకర్యం వచ్చేలా శ్లాబ్ కల్వర్లు నిర్మాణం అవసరం ఉందని కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మొదటి రోడ్డులో పైపులు వేసి దారి కల్పించాలని పైపు సైతం తెప్పించాం. మరో రెండు పైపులు ఉంటే ఒక రోడ్డుకు లింక్ బాట కల్పించవచ్చు. కమిషనర్ దృష్టికి ప్రజల బాధలను వివరించి మంజూరీకి ప్రయత్నం చేస్తా.

– నాగండ్ల కోటి, కార్పొరేటర్ 6వ డివిజన్